తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
04 జూన్ 2025
పేజీలు : 8
Follow :

## గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై

# ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

**రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ○ నీటి వనరుల పటిష్టతను నిరంతరం పర్యవేక్షించాలి**

**○ వానాకాలం సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :** రాబోయే రోజులలో జిల్లాలోని వరద పరిస్థితుల నిర్వహణకు, సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా, ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధి కారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వానాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ పై పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రానున్న వర్షాకాలం దృష్ట్యా ముందస్తుగా సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వానాకాలం ముగిసే వరకు గ్రామాలలో రెగ్యులర్ గా ఫాగింగ్ నిర్వహించాలని, ఫాగింగ్ యంత్రాల పనితీరు పరిశీలించాలని, గ్రామాలలో అంతర్గత రోడ్లలో కూడా ఫాగింగ్ చేయాలని, ఎట్టి పరిస్థితిలోనూ నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారించవచ్చని, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, గ్రామాలలో ఇండ్లను తనిఖీ చేస్తూ, నీటి నిల్వ నివారణకు, తడి చెత్త పొడి చెత్త వేరువేరు చేసి అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలను గుర్తించి అక్కడ నీరు నిల్వ ఉండకుండా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నీరు నిల్వ ఉండటం వల్ల డెంగ్యూ మలేరియా అటువంటి వ్యాధులను వ్యాప్తి చెంది దోమలు అధికం అవుతాయని, వీటి నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ రెసిడెన్షియల్ నాన్ రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాల పరిసర ప్రాంతాల్లోని పిచ్చి మొక్కలను పూర్తి స్థాయిలో తొలగించాలని, పాములు ఎక్కడ ఉండకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. హాస్టల్స్ పరిధిలో ఎక్కడ దోమల బెడద ఉండకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. చిన్న నీటిపారుదల రంగం పరిధిలో ఉన్న చెరువులు, కుంట లలో ప్రస్తుత నీటి నిల్వలు, వరద ను ఎప్పటి కప్పుడు అంచనా వేయాలని, చెరువు కట్టల పటిష్టతను పరీక్షించి అధికారులు నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైన పరిస్థితులలో సురక్షిత



ప్రాంతాలకు తరలించేందుకు సన్నద్ధంగా ఉండాలని, పునరవాస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైపు లీకేజీ సమస్యలు ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో రోడ్లపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చి వేయాలని అన్నారు. హాస్టల్స్ లలో సెప్టిక్ ట్యాంక్ ఓవర్ ఫ్లో కాకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య, డి ఆర్ డి ఓ కాలిందిని, ఈ ఈ పి ఆర్ గిరీష్ బాబు, పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సర్వేయర్లకు సజావుగా శిక్షణ అందించాలి

**✧ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**✧ జూలై 26 వరకు 2 నెలలపాటు 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు శిక్షణ ✧ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరం పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**రామగిరి,జూన్ 03(జనంసాక్షి) :** ప్రైవేటు సర్వేయర్లకు లైసెన్స్ అందించేందుకు అవసరమైన శిక్షణ సజావుగా అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలంలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ భూ భారతి చట్టం ప్రకారం భూ క్రయ విక్రయాలకు, మ్యూటేషన్ కోసం తప్పనిసరిగా భూమి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించి భూ సర్వే నిర్వహించే మ్యాప్ తయారు చేసేందుకు ప్రైవేట్ సర్వేలకు ప్రభుత్వం అనుమతి అందిస్తూ లైసెన్స్ విధానాన్ని ప్రవేశ పెడుతుందని, ఇందులో భాగంగా ముందస్తుగా 6000 లకు పైగా ప్రైవేట్ సర్వేలకు లైసెన్స్ జారీ చేసేందుకు ప్రభుత్వం శిక్షణ అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో రెండు బ్యాచ్ లలో 112 మంది ప్రైవేట్ సర్వేయర్లకు భూ భారతి చట్టం , ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ సర్వే పద్ధతుల పై మే 26 నుంచి జూలై 26 పాటు రెండు నెలలు సుదీర్ఘంగా శిక్షణ అందిస్తామని, శిక్షణ అనంతరం ప్రైవేట్ సర్వేయర్లకు ప్రభుత్వం లైసెన్స్ జారీ చేస్తుందని, ప్రభుత్వ భూముల సర్వే నిర్వహిం చాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం పకడ్బందీగా అమలు చేసేందుకు సర్వేయర్ల అవసరం చాలా ఉంటుందని , శిక్షణ సజావుగా సంపూర్ణంగా అందేలా అధికారులు పట్టిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, డిప్యూటీ ఐఓఎస్ గణపతి, రఘుపతి అనిల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో

# సత్తా చాటిన గట్టేపల్లి విద్యార్థిని

**సుల్తానాబాద్,జూన్ 03(జనంసాక్షి) :** రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో గట్టెపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని సత్తా చాటింది. ఆదివారం హైదరాబాద్ జింఖానా గ్రౌండ్లో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ షాట్ పుట్ 12 సంవత్సరాల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో సిల్వర్ మెడల్ సాధించిన జి.రమాదేవిని సుల్తానాబాద్ ఎంఈఓ రాజయ్య, ఏ ఏ పీసీ చైర్మన్ కళ్యాణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో పిడి ప్రణయ్, పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ గట్టయ్య,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా యాదవ సంఘము పాలకవర్గం ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

**కరీంనగర్ జిల్లా యాదవ సంఘము హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ డిమాండ్..**

**కరీంనగర్ బ్యూరో, జూన్ 03 (జనంసాక్షి)** కరీంనగర్ జిల్లా యాదవ సంఘము ఎన్నికలు నిర్వహించాలని యాదవ సంఘము హక్కుల పోరాట సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బండి మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ కరీంనగర్ ఎన్నికలు నిర్వహించుటకు నవంబర్ 2020 నుండి ఫిబ్రవరి 2025 వరకు 125 ప్రాథమిక గొర్రెల పెంపుగా దారుల సహకార సంఘాలు ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించినది. ఇట్టి సంఘాల అధ్యక్షులు జిల్లా యూనియన్ కరీంనగర్లో ఓటరు సభ్యులుగా ఉంటారు ఇట్టి సభ్యులు జిల్లా యూనియన్ పాలక వర్గం ఎన్నికలు సభ్యులు ఓటు వేయుటకు, పోటీ చేయుటకు హరువులు. ఇట్టి సంఘాలకు జిల్లా యూనియన్ ఫంక్షన్ రిజిస్ట్రేషన్ గా డి.వి.ఎ. హెచ్.ఓ కరీంనగర్ వివరిస్తారు. కానీ జిల్లా యూనియన్ పాలకవర్గం రద్దయి 6 సంవత్సరాలు అవుతున్నది కానీ అధికారులు ఎన్నికలు నిర్వహించుటకు ఏదో ఒక మాటతో సమయం వృధా చేస్తున్నారని ఈ విషయంలో రాష్ట్ర అధికారులు స్పష్టముగా ఎన్నికలు నిర్వహించుటకు ఉత్తర్వులు ఇచ్చిన, జిల్లా అధికారులు మాత్రం అమలు చేయడం లేదని ఇట్టి విషయములో జిల్లా పశువైద్య అధికారికి చొరవ తీసుకొని కరీంనగర్ జిల్లా యూనియన్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహించాలని బండి మల్లయ్య యాదవ్ తెలిపారు.



# రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు



సుల్తానాబాద్,జూన్ 03(జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తు కొద్ది పంట" కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం లోని,కాట్నపల్లి గ్రామ,రైతు వేదికలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై రైతులకు విత్తనాలను పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు,తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం ద్వారా వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం పరిశోధన స్థానం నుండి తయారు చేయబడిన వరి రకాలను ప్రతి ఒక్క రెవెన్యూ గ్రామం లో ముగ్గురు చొప్పున అభ్యుదయ రైతులను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలు అందజేయడం ద్వారా వారు నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి పంట దిగుబడిని సాధించి ఇతర రైతులకు విత్తనాన్ని పంపిణీ చేయడం వలన రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది అధిక దిగుబడులు పొందుటకు వీలుతోపాటు విత్తనాలపై చెల్లించే అధిక ఖర్చును నివారించవచ్చు అదేవిధంగా రైతులు ముందస్తు వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం వలన అధిక దిగుబడులు పొందడమే పాటు పకృతి వైపరీత్యాలనుండి తట్టుకొని రైతు లబ్ది పొందటానికి అవకాశం ఉంటుందని వివరించారు రైతులు రోహిణి కార్తిలో వరి నార్లు పోసుకోవడం ద్వారా నార్లు బలంగా పెరిగి చీడపీడలను తట్టుకొని ముందుగా పంట చేతికి వస్తుందని వివరించారు.నవంబర్లోని అనురాధ కార్తిలో నార్లు పోసుకోవడం ద్వారా రైతులు పకృతి వైపరీత్యాలనుండి కొడగండ్ల వాన నుండి తప్పించుకొని అధిక దిగబడులు పండుటకు అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు,చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్ రావు,మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పద్మ,రాజు ప్రశాంతు,రవితేజ ,స్వప్న సౌమ్య వివిధ గ్రామాల రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి రైతుల పట్ల వరం

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు త్వరితగతిన పరిష్కారం
- గొల్లపల్లి రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్



**సుల్తానాబాద్,జూన్ 03(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి జూన్ 17 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో ఏర్పాటుచేసే భూభారతి రెవెన్యూ సదస్సులు రైతుల పట్ల వరం లాంటివని, రైతుకు ఉన్నటువంటి అన్ని సమస్యలు పరిష్కారం చేయడమే భూభారతి రెవెన్యూ సదస్సు లక్ష్యమని తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూసదస్సు ఏర్పాటుచేసి రైతుల వద్ద నుండి వివిధ రకాల సమస్యల దరఖాస్తులను తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ తో పాటు తహసీల్ సిబ్బంది స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన రెవెన్యూ సదస్సును ఉద్దేశించి తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన భూభారతి కార్యక్రమం ద్వారా గత కొంతకాలంగా అన్ని గ్రామాలలో ఉన్నటువంటి అపరిష్కృత సమస్యల పరిష్కారానికి దోహదం చేస్తుందన్నారు. రెవెన్యూ సదస్సులో ప్రతి రైతు తనకు ఏ సమస్య ఉన్న దరఖాస్తు ఇస్తే అట్టి దరఖాస్తుకు రసీదు ఇచ్చి ఎంత పెద్ద సమస్య ఉన్న పరిశీలించి, జిల్లా అధికారుల ఆదేశాలతో పరిష్కారం చేస్తామన్నారు. ప్రతి రైతు జూన్ 3 నుండి నిర్వహించే రెవెన్యూ సదస్సులో తమ యొక్క సమస్యలను దరఖాస్తు ద్వారా సమర్పించాలని తహసిల్దార్ బషీరుద్దీన్ కోరారు. గొల్లపల్లి గ్రామంలో రైతులు ఇచ్చినటువంటి భూ సమస్యలను తహసిల్దార్ బషీరుద్దీన్ స్వీకరించారు. వెంటనే పరిష్కారానికి చొరవ చూపుతామని తెలిపారు. జూన్ 3 నుండి జూన్ 17 వరకు మండలంలోని అన్ని గ్రామాలలో తేదీల వారిగా నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సు ను,ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ బషీరుద్దీన్ సూచించారు. గొల్లపల్లిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు కు రైతులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్య పరిశీలించిన అనంతరం వారికి సమాచారం ఇచ్చి భూ సమస్య పరిష్కారం చేస్తామని స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులో ఏ సమస్య ఉన్న రైతు దరఖాస్తు ద్వారా సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండారి రమేష్, ఆర్ ఐ సుకుమార్ తో పాటు గ్రామ ప్రజలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ధాన్యం కొనుగోళ్ల విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్, కవిత అర్థంపర్థం లేని మాటలు

## ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు





**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆర్ కే ఫంక్షన్ హాల్ లో మంగళవారం పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వడ్ల కొనుగోలు 329 కేంద్రలను ప్రారంభించగా ఇప్పటి వరకు 328 కేంద్రాలల్లో వడ్ల కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగిందనీ మొత్తం పడి కొనుగోలు 396805.664 మెట్రిక్ టన్నుల పాడిని కొనుగోలు పూర్తి చేయడం జరిగిందన్నారు.దొడ్డురకం వడ్లు 319717.124 మెట్రిక్ టన్నుల కొనుగోలు మరియు సన్నరకం వడ్లు 77088.540 మెట్రిక్ టన్నుల పాడిని జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేయడం జరిగింది.జిల్లా వ్యాప్తంగా ఉన్న 58603 మంది రైతులకు (ఏం ఎస్ పి)డబ్బులు 915.98 కోట్ల రూపాయలకు గాను ఇప్పటి వరకు రైతులకు 855.02 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలాల్లో జమా చేయడం జరిగింది 93% చెల్లించడం జరిగింది. అలాగే పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సన్న రకం వడ్లకు బోనస్ 38.54 కోట్ల రూపాయలు త్వరలో రైతుల ఖాతాలాల్లో జమా చేయడం జరుగుతుందని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా పాడి కొనుగోలు 178 కేంద్రలను ప్రారంభించగా ఇప్పటి వరకు 178 కేంద్రాలల్లో పాడి కొనుగోలు పూర్తి చేసుకోవడం జరిగింది మొత్తం పడి కొనుగోలు 216982.660 మెట్రిక్ టన్నుల పాడిని కొనుగోలు పూర్తి చేయడం జరిగిందన్నారు.దొడ్డురకం వడ్లు 154654.960 మెట్రిక్ టన్నుల కొనుగోలు మరియు సన్నరకం వడ్లు 62327.700 మెట్రిక్ టన్నుల పాడిని పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు చేయడం జరిగింది.నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 31,869 మంది రైతులకు ఎం ఏస్ పి డబ్బులు ?501.66కోట్ల రూపాయలకు గాను ఇప్పటి వరకు రైతులకు 462.75 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలాల్లో జమా చేయడం జరిగింది 92 % చెల్లించడం జరిగింది. అలాగే పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా సన్న రకం వడ్లకు బోనస్ 31.16కోట్ల రూపాయలు త్వరలో రైతుల ఖాతాలాల్లో జమా చేయడం జరుగుతుందని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 -2023 సీజన్లో రైతులకు చెల్లించిన డబ్బులు 24% మాత్రమే అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి జిల్లాలో దాన్యం కొనుగోల్లను వేగవంతం చేస్తూ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తూ 93 శాతం పూర్తి చేసామని అన్నారు.ఎక్కడ ఎలాంటి సమస్య లేకుండా ఐకేపీ, సింగిల్ విండో కేంద్రలా ద్వారా కొనుగోలు పూర్తి చేశాం.తెలంగాణ రాష్ట్రానికి పెద్దపల్లి జిల్లా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.రైతులను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అన్నారు...రైతులను రాజు చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు.కొంత మంది బి ఆర్ ఎస్ పార్టీ,బీజేపీ పార్టీ నాయకులు వ్యవసాయం అంటే తెలియని వారు రైతుల విషయంపై మాట్లాడడం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు..కాంగ్రెస్ పార్టీ రైతుల ఇచిన మాట ప్రకారం అకాల వర్షాలతో తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేశాం అన్నారు.పాడి కొనుగోలు విషయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎప్పటికి అప్పుడు అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం జరిగింది. తెలంగాణ రాష్ట్రానికి పెద్దపల్లి జిల్లా ఆదర్శంగా నిలిచింది. పెద్దపల్లి నియోజకవర్గానికి వచ్చేసరికి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్లు తడిచిన అండ్ రంగు మారిన కటింగ్ లేకుండా ధాన్యన్ని కొనుగోలు చేపించడం జరిగింది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చౌహాన్ తో మాట్లాడించి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో పంటలు ఆలస్యంగా పండటం జరుగుతుంది కావున సన్నధాన్యనికి బాయిల్డ్ ఇవ్వాలని కోరడం జరిగింది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డితో మాట్లాడి సన్నధాన్యన్ని బాయిల్డ్ చేయాలని ఒప్పించడం జరిగిందన్నారు.ప్రభుత్వంపై మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరియు జిల్లా మంత్రి శ్రీధర్ బాబు పై మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పై మా పై జిల్లా అధికారులపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్లు నమ్మకంతో ఉన్నారు. కాబట్టే సన్నధాన్యనికి బాయిల్డ్ ఇవ్వడం జరిగిందాని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్లు ఈర్ల స్వరూప, మినుకాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్లు ఆళ్ల సుమన్ రెడ్డి, చింతపండు సంపత్, రాంచంద్రరెడ్డి, కుర్మమల్ల రెడ్డి,నూగిల్ల మల్లన్న, భూత గడ్డ సంపత్, సయ్యద్ మస్రత్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ధనాయక్ దామోదర్ రావు, అరె సంతోష్, సమా రాజేశ్వర్ రెడ్డి చిలుక సతీష్, బొజ్జ శ్రీనివాస్,బొంకురి అవినాష్, బొద్దుపల్లి శ్రీనివాస్, జడల సురేందర్, జగదీష్, అస్లాం, తూముల సుభాష్, తిరుపతి రావు,నాంసాని శ్రీనివాస్, వెంకటేష్, మహేష్, రెడ్డి రజినీకాంత్, కర్నాకర్ మరియు డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాడి పంటలపై రైతులకు అవగాహన సధస్సు

- గ్రామాన్ని దత్తత తీసుకున్న కృషి విజ్ఞాన కేంద్రం
- గ్రామ రైతులందరూ సహకరించాలన్న కేవికే శాస్త్రవేత్త శ్రీనివాస్




**ముత్తారం జూన్ 03(జనంసాక్షి):** ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో పాడి పంటలపై రైతులకు అవగాహన సదస్సును మంగళవారం రోజున కేవికే ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామగిరికృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్.ఏ శ్రీనివాస్ హెడ్ కెవికె,డాక్టర్ అర్చన ఎస్ఎంఎస్ అనిమల్ హస్బంఢ్రీ డాక్టర్,నీరజన్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ ఐసిఏ ఆర్ హైదరాబాద్ వారు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లో పండిస్తున్న పంటలతో పాట అంతరి పంటల గురించి రైతులకు వివరించడం జరిగిందన్నారు.రైతులు సాధారణంగా ఎప్పుడు వేసి వరి పంటలు కాకుండా ఇతర పంటలు కూరగాయలు చిరుధాన్యాలు పప్పు దినుసుల పంటలు సాగు చేస్తే రైతులు మంచి లాభాలు ఆర్జించి ఆర్థికంగా ఎదుగుతారని అదేవిధంగా గ్రామ రైతులు పెరటి కోళ్ల పెంపకం,పౌల్ట్రీ ఫార్మ్స్ గొర్రెలు,ఆవులు, బర్రెలు పెంచడం ద్వారా ఆర్థికంగా రైతులు లాభం పొందవచ్చని శాస్త్రవేత్తలు పలు సూచనలు అందించారు.అంతేకాకుండా గ్రామాన్ని మూడు సంవత్సరాల పాటు దత్తత తీసుకోవడం జరుగుతుందని శాస్త్రవేత్తలు శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ,పంచాయితీ కార్యదర్శి మల్లేశ్వరి,విద్యా కమిటీ చైర్మన్ చిగురు స్రవంతి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,సింగల్ విండో డైరెక్టర్ పోతు పెద్ది రమణారెడ్డి,రైతులు మహిళా రైతుల తోపాటు పాల్గొన్నారు.

# పోతన కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్లలో రాత్రి ఎలక్ట్రిషన్‌ను నియమించాలి

- అర్ధరాత్రి కరెంటు లేక కార్మిక కుటుంబాలు అస్తవ్యస్తం
- సీఐటీయూ డివిజన్ బ్రాంచి కార్యదర్శికుంట ప్రవీణ్ కుమార్

**యైటింక్లయిన్ కాలనీ జూన్ 03 (జనంసాక్షి) :** పోతన కాలనీలో అర్ధరాత్రి కరెంటు లేక కార్మిక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వెంటనే సబ్‌స్టేషన్‌లో రాత్రి ఎలక్ట్రిషియన్ విధులు నిర్వహించేలా నియమించాలని సీఐటీయూ డివిజన్ బ్రాంచి కార్యదర్శి కుంట ప్రవీణ్ కుమార్ యాజమాన్యాన్ని కోరారు. పోతన కాలనీలో సోమవారం అర్ధరాత్రి 11:45 నిమిషములకు కరెంటు పోగా, పోతన కాలనీ సబ్ స్టేషన్ వద్ద ఎటువంటి సిబ్బంది లేక 8వకాలనీ సబ్ స్టేషన్‌కు కార్మికులు వెళ్లగా అక్కడ కూడా తాళం వేసి ఉండడంతో ఏరియా వర్క్‌షాప్ ఎస్ఈకి ఫోన్ ద్వారా సమాచారం చేరవేయలేని పరిస్థితిలో మహాకవి పోతన కాలనీ విగ్రహం వద్ద దాదాపుగా 30 మంది కార్మికులు ఏం చేయాలో తెలియని అగమ్య గోచరమైన పరిస్థితిలో ఉన్నారని తెలిపారు. సీఐటీయూ కార్యదర్శికి విషయం తెలియగానే అక్కడికి చేరుకొని అక్కడ పరిస్థితిని తెలుసుకొని కార్మికులు కార్మిక కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతున్నారని వెంటనే ఏరియా ఎస్ఓటుజిఎం రాముడికి ఫోన్‌లో తెలియపరచగా 60 బ్లాకులలో కార్మిక కుటుంబ సభ్యులు కరెంటు లేక ఇబ్బంది పడుతున్నారని నిత్యం ఇటువంటి సమస్యలు ఎదురవుతున్నాయని సమస్యను తెలియజేయగా వెంటనే ఎస్ఓటుజిఎం జోక్యంతో ఒక ఎలక్ట్రీషియన్‌ను పంపించడంతో సమస్య పరిష్కారం అయిందని తెలిపారు. పోతన కాలనీ సబ్ స్టేషన్‌లో సిబ్బందిని కేటాయించకుండా ఉంటే రాత్రి సమయాలలో కరెంటు పోతే, ఏదైనా అత్యవసర సమయంలో వైరు తీగలు తెగిపోవడం లాంటి సమస్యలు వస్తే ఎవరు బాధ్యత తీసుకుంటారని, కార్మికులు కనీస నిద్ర పోలేనప్పుడు డ్యూటీలో నిద్ర వచ్చి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ఎంతో కష్టపడి రాష్ట్రానికి దేశానికి వెలుగులను ఇస్తున్నటువంటి సింగరేణి



కార్మికునికి ఇటువంటి పరిస్థితి రావడం చాలా అవమానకరమన్నారు. గతంలో అన్ని యూనియన్లు ఇట్టి విషయంపై వినతి పత్రాలు ఇచ్చినా కూడా సమస్యను పెడచెవున పెడుతున్నారన్నారు. వెంటనే రాత్రి వేళలో విద్యుత్ సబ్ స్టేషన్లలో ఎలక్ట్రిషన్‌తో పాటు హెల్పర్‌ని ఏర్పాటు చేయాడానికి ఏరియా వర్క్‌షాప్ అధికారులకు జీఎం ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. మరలా ఇటువంటి సమస్య జరగకుండా చూసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున పోతన కాలనీ నివాస ప్రాంత కార్మికకుటుంబ సభ్యులతో జిఎంఆఫీస్‌ను ముట్టడిస్తామని తెలిపారు.

## ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగివుండాలి

- నిరుపేదలకు అండగా లోక్ అధాలత్
- సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి వి.భవాని







**ముత్తారం జూన్ 03(జనంసాక్షి):** ప్రజలు చట్టాల పట్ల అవగాహన కలిగివుండాలని మంథని సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి వి.భవాని పేర్కొన్నారు,మంగళవారం రోజున ముత్తారం మండలం ఓడేడ్ గ్రామంలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా లోక్ అధాలత్ పనిచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు,బార్ అసోషియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ కే రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ పౌరుల హక్కులు,భాద్యతలతో పాటు వివిధ చట్టాల పట్ల అవగాహన కల్పించారు,న్యాయవాది శశిభూషణ్ కాచె విత్తన చట్టం, నిషేధించబడ్డ ఎరువులు,పురుగుల మందుల చట్టాల పై అవగాహన కల్పించారు, ఎస్.ఐ శ్రీ గోపతి నరేష్ మహిళల చట్టాల పట్ల అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పిఎసిఏస్ చైర్మన్ శ్రీ అల్లాడి యాదగిరి రావు,లోక్ అధాలత్ సభ్యులు శ్రీ కనుకుంట్ల స్వామి ప్రజలు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో రైతులకు అధిక లాభం



**ముత్తారం జూన్ 03(జనంసాక్షి):** ముత్తారం మండలం మచ్చుపేట, అడవి శ్రీరాంపూర్, ముత్తారం గ్రామాల్లో వ్యవసాయ శాఖ, రామగిరి ఖిల్లా ఆధ్వర్య ంలో వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్” అనే కార్యక్రమం ద్వారా రైతులకు ఖరీఫ్ పంటలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కెవికె రామ గిరి ఖిల్లా శాస్త్రవేత్తలు డా శ్రీనివాస్, డా.కిరణ్, డా.కె అర్చన బీ.నరేష్ హైదరాబాద్ ఐసిఏర్ ప్రధాన శాస్త్రవేత్తలు డా.గిరీష్ బాబు, డా.లక్ష్మణ్, డా.నిరంజన్, సీనియర్ శాస్త్రవేత్త ఎన్ ఎమ్ ఆర్ ఐ మరియు పౌల్ట్రీ రీసెర్చ్ శాస్త్రవేత్తలు, మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.అంజని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జ. అనూష , హార్టికల్చర్ ఆఫీసరు జ్యోతి పాల్గొని రైతులకు పలు సలహాలు సూచనలను అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతు సోదరులు ఖరీఫ్ సీజన్ కి సిద్ధంగా ఉండా లన్నారు. వివిధ పంటలు కొత్త వంగడాలు గురించి రైతులకు వివరించారు, అదేవిధంగా సహజ వ్యవసాయ సాగు పద్ధతులు, ముందస్తు సాగు విధానం గురించి ప్రత్యేకంగా వివరించారు, అధీకృత విత్తన షాప్ ల్లో నే విత్తనాలు కొనుగోళ్లు చేయాలన్నారు. విత్తన రషీద్ భద్రంగా పెట్టు కోవాలన్నారు.అధిక దిగుబడులు ఇచ్చే చీడపీడలు తట్టుకునే విత్తనాలు విత్తుకోవాలన్నారు.విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకం తగ్గించుకోవాలన్నారు.పశువుల పెడ, కోళ్ళ ఎరువు, తదితర సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు.నాటు వేయడానికి ముందు పచ్చిరొట్ట ఎరువు పంటలు వేసి భూమి లో కలియ దున్నాలి అన్నారు.పురుగు మందులు అవసరానికి మించి వాడకూడదు అన్నారు. ఎరువులు యాజమాన్యం చీడపీడల యాజమాన్యం పంట తొలి దశల నుండి యాజమాన్య పద్ధతులు పాటించాలి అని అన్నారు. పాడి పశు సమృద్ధి ఎలా చేసుకోవాలి అని వివరిం చారు.ముఖ్యంగా వివిధ పథకాలు వాటిని ఎలా వినియోగించుకోవాలో రైతుల కు వివరించారు. మరింత వ్యవసాయ సమాచారం కొరకు వ్యవసాయ అధికారు లు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్తారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు రైతుల తోపాటు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనంసాక్షి):** వేములవాడ అర్బన్ మండలం మారుపాకలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో రైతులతో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులకు వరి పెసర విత్తనాలు అందచేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ఇట్టి విత్తనాలు యూనివర్సిటీ ద్వారా ధ్రువీకరించబడినవి మరియు నాణ్యమైన కల్తీ లేని విత్తనాలనీ వీటితో రైతులు స్వయంగా విత్తనోత్పత్తి చేసుకోవచ్చన్నారు.రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో, అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ కళాశాల,వ్యవసాయ శాస్త్రవేత్తలు, పి.మాధవి,ఏఎంసీ ఛైర్మెన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్లు గణేష్, విద్యాసాగర్ వ్యవసాయ డివిజనల్ అధికారి రామారావు, మండల వ్యవసాయాధికారి,ఏఈఓలు ఎం డి.ఇనామిల్, డి.రాజు, రైతులు,మహిళలు పాల్గొన్నారు.

## రైతులకు వడ్ల వస్తాల పంపిణీ




**ముత్తారం జూన్ 03 (జనంసాక్షి):** ప్రతి గ్రామంలో నాణ్యమైన విత్తనం అందించడంలో బాగంగా రైతు విత్తన స్వయం సమృద్ధి సాధించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ARS కునారం పరిశోధన కేంద్రం ద్వారా రైతులకు 30 రకాల MGG-295,KNM-118,KNM-7715,KNM-12510,KNM-1638,KNM-12368 వరి విత్తనాలతో పాటు 15 రకాల పెసర విత్తనాలను అందిస్తున్న సందర్భంగా మంగళవారం రోజున ముత్తారం మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో మండలంలోని పలువురి రైతులకు ఏఆర్ఎస్ కునారం ఆధ్వర్యంలో సైంటిస్టు ARS కరీంనగర్ మధుకర్ రావు,మండల వ్యవసాయ అధికారి అనూష కలసి రైతులకు మినికిట్ వడ్ల బస్తాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు చేసుకున్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంట వేసుకోవాలని రైతు వేసిన పంటలను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ అల్లాడి యాదగిరి రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు మనీషా, శ్రీలేఖ, హారిక తోపాటు రైతులు గిరి వీరేందర్, సుధాటి సంపత్ రావు,బోడ ప్రకాష్ రెడ్డి, సంపత్ రెడ్డి, తోపాటు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పూజలో కాంగ్రెస్ నాయకులు



**గంభీరావుపేట జూన్ 3 (జనంసాక్షి):** రాజన్నసిరిసిల్ల జిల్లాగం భీరావుపేట మండల కేంద్రంలో మంగళవారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ , మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కొమిరి శెట్టి, తిరుపతి, పంచాయతీ ఈఓ లక్ష్మణ్ , ఏ ఈ భవ్య , హాజరైనారు, ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ గంభీరావు పేట మండల కేంద్రానికి 106 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగాలబ్ధి దారులు ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలు త్వరితగా చేపట్టుతున్న ప్రతి ఒక్క రికి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎవరైతే అర్హులుగా ఉండి కూడా ఇండ్ల మంజూరు పట్టాలు రానివారు ఉంటే అధైర్య పడకుండి వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు అండగా ఉంటారు ప్రతి ఒక్క అర్హునికి లబ్ధి చేకూర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ధీమా వ్యక్త పరిచారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ సోషల్ మీడియా శంకర్ తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సభ్యులు వివిధ సంఘాల నాయకులు కాలనీ వాసులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ "పూర్వ" సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, జూన్ 03,(జనంసాక్షి):** మండలంలోని వేములకుర్తి గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010-2011 సంలో పదవతరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమెళ్ళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. చాలా రోజుల తరువాత అందరు కలుసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

## విత్తనాలను పంపిణీ చేసిన వ్యవసాయ అధికారి దుర్గ రాజు





**ముస్తాబాద్ జూన్ 03 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి విత్తనపు వడ్లను పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు దుర్గరాజు ఈ కార్యక్రమానికి హాజరైన ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామానికి ముగ్గురు రైతుల చొప్పున ఈ కొత్త వేరియంట్ దొడ్డు వరి వంగడాన్ని అందజేస్తున్నాము అన్నారు నాణ్యమైన విత్తనాలు వేయడం వల్ల పంట అధిక దిగుబడిని రాబట్టవచ్చు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా చేయాలని ప్రభుత్వం యొక్క సంకల్పం రైతుకు సబ్సిడీ విత్తనాలతో పాటు సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు రైతు బంధువు , రైతు బీమా , రెండు లక్షల రుణ మాఫీ అందించడం జరిగింది సన్నం వడ్లకు 500 బోనస్, అంది స్తుంది అన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ తలా రి రాణి నర్సింలు వెల్మలరాం రెడ్డి సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజి రెడ్డి పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ మండల నాయకులు సీనియర్ నాయకులు పలు గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## టీవీ ముక్త్ భారత్ అభియాన్



**ముస్తాబాద్ జూన్ 3 (జనంసాక్షి) :** ముస్తాబాద్ మండలం బంధనకల్ గ్రామంలో పి హెచ్ ఓ పోతుగల్ మండలం ముస్తాబాద్ లో క్షయ వ్యాధి అవగాహన పై టి.బి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. మండల వైద్యాధికారి డా. గీతాంజలి ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ బంధనకల్ జడ్పీహెచ్ హైస్కూల్లో నిర్వహించారు. డాక్టర్ గీతాంజలి మాట్లాడుతూ ఇందులో షుగర్, క్యాన్సర్, బీపీ, దీర్ఘకాలిక వ్యాధులు, పొగాకు తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యే అవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు .రెండు వారాలు మించి దగ్గు, జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం, బరువు తగ్గడం .వున్నవారు తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచిం చారు, టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో 85 మంది పైగా టిబి స్క్రీనింగ్ చేశామని 14 మంది అనుమానితుల నుండి తేమడ నమూ నాలను సేకరించి ల్యాబ్ కి పంపించమన్నారు. 14 మంది సింటమేటిక్ వాళ్ళని ఎక్స్రే కి సిరిసిల్ల మెడికల్ కాలేజ్ రేడియాలజీ ల్యాబ్ కి రెఫర్ చేసామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి 6 నెలల పాటు పూర్తి ఉచితంగా పరీక్షలు, మందులు ఇస్తామన్నారు అలాగే నిక్ష్యయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకి 1000/- రూ. పౌష్టికాహారం కోసం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోలో డా. గీతాంజలి , టి.బి సూపర్వైజర్ ఎస్ టిఎస్ మహిపాల్, టిబి నోడల్ సిహెచ్ ప్రసాద్, ఎంఎల్హెచ్ పి ఉదయ్, ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన తెలంగాణ రాష్ట్ర ఆవతరణ వేడుకలు



**యైటీంక్లయిన్ కాలని జూన్ 03 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి సింగరేణి సంస్థ అభివృద్ధి దిశలో పయనిస్తుందని ఏరియా జీఎం బండి వెంకటయ్య అన్నారు. సోమవారం రాత్రి సీఈఆర్ క్లబ్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజల్వన చేసి ఉత్తమ ఉద్యోగులను సన్మానించి, జ్ఞాపికలను అందజేసి మాట్లాడారు. తెలంగాణలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థయైన సింగోణిలో అందరం కలిసికట్టుగా పని చేస్తూ సంస్థ అభివృద్ధి కోసం పాటుపడటం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలకు అవసరమగు బొగ్గును వెలికి తీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. సంస్థ నిర్దేశించి లక్ష్యాలను ఇప్పటి నుండి ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని ఉద్యోగులకు, అధికారులకు సూచించారు. ఆనంతరం చిన్నారులు, సేవా మహిళలు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఆనంతరం వివిధ కార్యక్రమాల్లో సేవలందించిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమములో జీఎం రెస్క్యూ కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం మాలోత్ రాముడు, సేవా అధ్యక్షురాలు బండి వనజావెంకటయ్య కాంరెడ్డి వాణిశ్రీనివాస్ రెడ్డి, ఓసిపి-3 పీఓ ఉదయ్ హరిజన్, సేఫ్టి అధికారి ఎస్.సంతోష్ కుమార్, అధికారులు ధనుంజయ, మురళీకృష్ణ, అనిల్ కుమార్, వెంకట రామచంద్ర, ప్రతాపగిరి రాజు, రాజేందర్ రెడ్డి, డాక్టర్ డా.మహిపాల్, షరీఫ్ మహమ్మద్, రాధాకృష్ణ, జే.సునీతా, నందికొండ వంశీధర్, శ్యామ్ ప్రసాద్, నరేందర్ రెడ్డి, వివిధ సంఘాల నాయకులు బీ.శంకర్‌నాయక్, కొత్త సత్యనారాయణ రెడ్డి, ఎల్. ప్రకాష్, బీ.శ్యాంసన్, గంధం సాంబశివరావు, బీ.అన్నారావు, కుంట ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

- **భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
- **కలెక్టర్ పమేలా సత్పతి**



**జూన్ 03 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని, భూ సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. మంగళవారం కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు ప్రాథమిక పాఠశాలలో, కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ అవగాహనా సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ఇప్పటికే జిల్లాలోని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలం సైదాపూర్ లో, అన్ని మండల కేంద్రాలలో రెవెన్యూ అవగాహన సదస్సులు విజయవంతంగా నిర్వహించామని, ప్రజల నుండి భూ సమస్యల అర్జీలు స్వీకరించామని అన్నారు. ఆయా సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారని తెలిపారు. ఇదే విధంగా జూన్ 20వ తేదీ వరకు అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నామని, భూ సమస్యలున్న ప్రజలు ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై దరఖాస్తు సమర్పించాలని సూచించారు. ఆసిఫ్ నగర్, దుర్శేడు గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను సమర్పించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు, అధికారులకు కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ సదస్సులో హెల్ప్‌డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి, రైతుల భూసమస్యల దరఖాస్తులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, తహసీల్దార్లు ఎన్.రాజేష్, ఆర్.వెంకటలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు జయంతి




**మల్లాపూర్,జూన్ 03(జనంసాక్షి):** మండలంలోని రేగుంట గ్రామంలో నివేదిత వృద్ధాప్య ఆశ్రమంలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు జయంతి యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ రైసోద్దీన్ ఆధ్వర్యంలో రేగుంట ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసిన కోరుట్ల కాంసెన్సీ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ రైసుద్దీన్ అరటి పండ్లు బిస్కెట్ బెడ్ ప్యాకెట్ అందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన ఓయూ జేఏసీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ భాయ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి రేగుంట జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

## వివి రావు పేటలో భూభారతి చట్టం రెవెన్యూ గ్రామసభ



**మల్లాపూర్,జూన్ 03(జనంసాక్షి):** వివి రావు పేట్ గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి కార్యక్ర మంలో రైతుల వద్ద నుండి పలు భూ సమస్యల పెండింగ్‌లో ఉన్న దరఖా స్తులను తాసిల్దార్ రవీందర్ గౌడ్ స్వీకరించారు. పెండింగ్‌లో ఉన్న భూ సమ స్యలను పరిష్కరిస్తామని ఎమ్మార్వో అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేష్ రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు



**ఎడపల్లి, జూన్ 3 (జనంసాక్షి) :** ఎడపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న ఎడపల్లి పోలీసులకు ప్రభుత్వం రేషన్ దుకాణం ద్వారా సరఫరా చేస్తున్న సన్న బియ్యంను తరలిస్తున్న మహేంద్ర వాహనాన్ని పట్టుకున్నారు. ఈ మేరకు ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు రేషన్ షాపు ద్వారా పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నిజామాబాద్ నుండి బోధన్ వెళ్తున్నా యనే సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేయగా సాటాపూర్ గేటు జమలం గ్రామం మధ్యలో వాహనం అతివేగంగా రావడంతో ఎడపల్లి పోలీసులు వెంబడించి పట్టుకోగా మహీంద్రా వాహనంలో సన్న బియ్యం తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ బియ్యం ఆర్మూర్ నుండి ధర్మాబాద్ వైపు వెళుతున్నట్లు వాహన డ్రైవర్ పోలీసుల విచారణలో తెలిపినట్లు ఎస్సై వంశీకృష్ణ రెడ్డి వివరించారు. ఈ మేరకు కేసు నమోదుే దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాల పంపిణి



**కథలాపూర్, జూన్ 3,(జనంసాక్షి):** కథలాపూర్ మండల లోని మంగళవారం రోజున విద్యా వనరుల కేంద్రం నందు 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలను మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.ఈ.ఓ లోకిని శ్రీనివాస్, ఎం ఆర్ సి. సిబ్బంది గంగారాజం, హన్మండ్లు, విజయ్, కృష్ణ ప్రసాద్, గణేష్, శేఖర్, హెచ్ ఎం.రవి కుమార్, ఉపాధ్యాయులు సాయిరెడ్డి, భాను, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమే

- టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్
- పెగడాపల్లిలో ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**బోధన్, జూన్ 3 (జనంసాక్షి) :** క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమే అని అయితే ఓడిన జట్టు ఎలాంటి నిరాశకు గురికాకుండా రానున్న పోటీలలో మెరుగైన ప్రదర్శనను అందించాలని టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ స్ప ష్టం చేశారు. మంగళవారం బోధన్ మండలం పెగడపల్లి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నేటితో ముగిసాయి. ఈ సందర్భంగా కందకుర్తి జట్టు విజేతగా నిలవగా పెగడాపల్లి జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెగడాపల్లి యువత ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రస్తుత కాలంలో యువత నిద్రలేచినప్పటి నుండి మొదలుకొని రాతి వరకు సెల్ ఫోన్ తోనే గడుపుతున్నారని దాంతో యువకుల నైపుణ్యంతో పాటు శరీరదారుఢ్యం సైతం పెంపొందించుకోలేకపోతున్నారన్నారు. అయితే పెగడాపల్లి గ్రామ యువత ముందుకు వచ్చి గత మూడు సీజన్లుగా వివిధ స్థాయిలలో క్రికెట్ పోటీలు నిర్వహించి యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమే అయినప్పటికీ ఓడిపోయిన క్రీడాకా రులు నిరాశ చెందకుండా మునుముందు మెరుగైన




ప్రతిభను కనబరచాల ని ఆయన కోరారు. క్రీడలపై యువకులకు మక్కువ పెంచే విధంగా పెగడాపల్లి యువత అనుసరిస్తున్న తీరు ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తుం దని గంగా శంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు మొదటి బహుమతిగా విజేత జట్టుకు మెమెంటోతో పాటు మాజీ సర్పంచ్ మద్ది సాయిలు జ్ఞాపకార్థం 25వేల నగదును అలాగే రన్నర్ జట్టుకు టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ 15 వేల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో గంగా శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, పెగడాపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతారెడ్డి, దాతలు గంగరాజు, రవి, సందీప్‌తో పాటు నిర్వాహకులు మోహన్, మల్కి నరేష్, చిన్న రాజు, రవి, నూర్‌తో పాటు యువకులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి



**ముత్తారం జూన్ 03(జనంసాక్షి):** రైతులు భూభారతి రెవెన్యూ సదస్సు లను సద్వినియోగం చేసుకోవాలని ముత్తారం తహశీల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున మండలంలోని లక్కారం ఓడేడ్ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా రైతులకు కావా ల్సిన పరిష్కరించడానికి చర్యలు తుసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాలలో భూ సమస్య లతోపాటు సాదా బైనామా, పిఓపి, భూ విస్తీర్ణం లో మార్పులు, చేర్పులు, పాసు పుస్తకాల అందజేత తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. సమస్యల పరిష్కారాలు చేయడం జరుగుతుం దన్నారు. అంతే కాకుండా రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలను పరిశీలిం చడం జరుగుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ షఫీ, ఆర్ఐల తోపాటురెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా అవతరణ దినం



**బీర్కూర్ జూన్ 02 (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొట్ట మొదటగా బీర్కూర్ పోలీస్ స్టేషన్ లో బీర్కూర్ ఎస్ఐ రాజశేఖర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బీర్కూర్ తహసీల్ కార్యాలయానికి పోలీసులు చేరుకొని గౌరవ వందన కార్యక్రమాన్ని చేపట్టగా వారి గౌరవ వందనాన్ని తహసీల్దార్ ఎస్. లత స్వీకరించి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. తదనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి సయ్యద్ మహబూబ్ జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని వివిధ కార్యాలయాలపై ఆయా శాఖల అధికారులు, ఆయా గ్రామాలలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుజాత, ప్రవీణ్, మోహన్, సచిన్, శ్రీనివాస్, గంగారాం, నవీన్, సతీష్, అనిత, గురు సిద్దు, దివ్య, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పతంజలి యోగా సంస్థ ఆధ్వర్యంలో యోగవాక్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనంసాక్షి):** యోగదినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో యోగ వాక్ నిర్వహించారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ దశాబ్ది వేడుకల సందర్భంగా కామారెడ్డి పట్టణంలో మంగళవారం యోగ వాక్ నిర్వహిం చబడింది. ఈ కార్యక్రమాన్ని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, పతంజలి యోగ సంస్థ సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆర్డీఓ వీణ జెండా ఊపియోగా వాక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ యోగ ద్వారా మానసిక, శారీరక ధృఢత్వం పెరుగుతుందని. ప్రతిరోజూ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చుని. రాబోయే కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలని. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మాటలో ఎంతో ఆంతర్యం ఉందని, అందులో యోగకు ముఖ్యమైన స్థానం ఉందని తెలిపారు. ఈ యోగ వాక్‌లో ఆయుష్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆకుల శ్రీకాంత్,, వైద్యాధికారులు డా. వెంకటేశ్వర్లు, డా. దేవయ్య, డా. నీలిమా, డా. విజయ, డా. విజయలక్ష్మి, డా. చైతన్య, డా. సహీద, ఇతర వైద్య సిబ్బంది గోపాల్, శ్రీనివాస్, మహమ్మద్ బైగ, యోగా శిక్షకులు, పతంజలి కుటుంబ సభ్యులు మరియు ఆయుష్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో యోగ జాగ్రత్తలు, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ కొనసాగింది.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల పంపిణీ



**నిజాంసాగర్ జూన్ 3 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కలిసి చేపట్టిన నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ రైతు వేదికలో రైతులకు మంగళ వరం నదు మండల వ్యవ సాయ అధికారి అమర ప్రసాద్ వరివిత్తన చిరు సంచులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ముగ్గురు రైతులకు వరి విత్తనాల సంచులు అందజేయడం జరుగుతుంది వారు అట్టి విత్తనాలు సాగుచేసి వచ్చిన ధాన్యమును విత్తనంగా మార్చి తమ గ్రామంలో గల మిగిలిన రైతులకు తక్కువ ధరకు అందించవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్ , రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం విత్తనాల పంపిణీ



**మల్లాపూర్,జూన్ 03(జనంసాక్షి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం అనే కార్యక్రమం మంగళవారం నిర్వ హించారు. ఇందులో భాగంగా వరి , పెసర విత్తనాల పంపిణీ చేసారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పొలాస శాస్త్రవేత్త సౌజ న్య మాట్లాడుతూ ప్రతి పంటలో నాణ్యమైన విత్తనం వాడినప్పుడు దిగుబ డులు కనీసం 10 నుండి 15% వరకు పెంచుకోవచ్చు . రైతు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం నుండి సేకరించుకొని సాగు చేసేటప్పుడు కొన్ని మెలకువలు పాటిస్తే అదే అదే విత్తనాన్ని కనీసం రెండు నుంచి మూడు సంవత్సరాల వరకు వాడుకోవచ్చు. ఈ పథకం ద్వారా ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవ సాయ శాస్త్రవేత్తల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వబడ తాయి. ఈ పథకం ద్వారా రానున్న మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామాల విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లావణ్య వ్యవసాయ విస్తరణ అధికారులు వైష్ణవి వినీత గజనంద్ అనిల్, రైతులు అంతడుపుల నరసయ్య,కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలా జలపతి రెడ్డి కృషా రెడ్డి,మల్లయ్య,భూక్యా వాసు రామ్, ఆరెపల్లి నరసయ్య పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగకు సౌకర్యాలు కల్పించాలని

- మున్సిపల్ కమిషనర్‌కు వినతి



**బోధన్, జూన్ 3 (జనంసాక్షి) :** బక్రీద్ పండుగకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ ఎంఐఎం బోధన్ పట్టణ అధ్యక్షులు ఇలియాస్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణకు వినతిపత్రం అందించారు. పట్టణ శివారులోని ఈద్గా వద్ద మంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు ప్రార్థన చేసేందుకు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట అహ్మద్ చౌస్, హబీబ్ ఖాన్, ఖదీర్, హాజీ బిల్డర్, ఉస్మానియా మసీద్ సదర్, సలాం చౌస్, నేయూమ్ రజా, తమీల్ పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళ వారం మాచారెడ్డి కేంద్రంలో గజ్జ నాయక్ తండలో రైతు వేదిక నిర్వహిం చిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల భూ సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. ఇప్ప టికే తొలి విడత సదస్సులు విజయవంతంగా ముగిశాయని, మంగళ వారం నుండి జూన్ 20వరకు రెండో విడత రెవెన్యూ సదస్సులు జరుగు తాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబం ధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు సుమారు 100 మంది రైతులు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారుఈ కార్యక్ర మా ల్లో అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డిఓ వీణ, మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్, తహసీల్దార్లు సరళ, ఎంపీడీవో , ఎస్సై అనిల్, వ్యవసాయ అధికారి పవన్ ఎఫ్ఆర్ ఓ దివ్య , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి డీఈఓ అవినీతి పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని డిమాండ్

## విద్యార్థి, యువజన సంఘాల బహిరంగ ఆందోళన

- సమగ్ర శిక్ష నిధులు రూ.లు 65 లక్షలు గోల్ మాల్
- టీచర్ ట్రైనింగ్ క్యాంప్ ల నిర్వహణ నిధుల్లో 35 లక్షల కుంభకోణం
- ప్రయివేటు పాఠశాలలో డీఇవో భాగస్వామ్యంతో పాటు అన్ని స్కూళ్లలో అక్రమ వసూళ్లు
- కంప్యూటర్స్, ఫర్నిచర్, స్టేషనరీ కొనుగోళ్ళలో అక్రమాలు
- కలెక్టరేట్ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన అవినీతి డీఇవో ను సస్పెండ్ చేయాలంటూ నినాదాలు




**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి మాధవి అవినీతి, అక్రమాలు, అధికార దుర్వినియోగంపై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, విద్యార్థి యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, గంటకు పైగా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించి, విద్యాధికారిని సస్పెండ్ చేయాలంటూ నినాదంతో ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్‌లి మాట్లాడుతూ "డీఈఓ మాధవి అవినీతి, అక్రమాలపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం వల్ల ప్రజా ఉద్యమం ప్రారంభించాల్సిన అవసరం ఏర్పడిందనీ టీచర్ ట్రైనింగ్ క్యాంపుల నిర్వహణలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ భారీ అవకతవకలు జరిగాయి. ఇందులో డీఈఓ మాధవి కీలకపాత్ర వహించిందన్నారు. సమగ్ర శిక్ష నిధుల వినియోగంలో జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ గా ఉన్న డి ఇ ఓ మాధవి భారీగా అవకతవకలకు పాల్పడి చట్టవిరుద్ధంగా దోపిడీకి తెగబడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంప్యూటర్స్ కొనుగోళ్లలో ఇతర ప్రభుత్వ నిధుల వినియోగాల్లో ఆర్థిక అక్రమాలపై సంబంధిత అధికారులు సంవత్సరం క్రితమే( డి ఇ ఓ)కు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చారని దీన్ని తొక్కి పెట్టారని ఆ నివేదికపై చర్యలెందుకు చేపట్టలేదో చెప్పాలని ప్రశ్నించారు. ఇన్స్పైర్ అవార్డుల నిర్వహణకు ప్రభుత్వం నుండి మంజూరైన లక్షలాది రూపాయల నిధులను డీఈఓ మాధవి ప్రైవేట్ స్కూళ్ల నుంచి వసూలు చేసిన డబ్బుతో కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ నిధులను జేబులో వేసుకుందని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా లక్ష్ అనే ప్రైవేటు పాఠశాల ప్రారంభించినా చర్యలు తీసుకోకపోవడం వెనుక లావాదేవీలు జరిగాయని అనుమానించాల్సి వస్తోంది. ప్రైవేటు పాఠశాలల అక్రమాలపై చర్యలు తీసుకోవాల్సిన కీలక బాధ్యత ఉన్న ఆమె నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. డీఈఓ కార్యాలయంలో ఉన్న ఓ ఔట్సోర్సింగ్ ఉద్యోగిని వసూళ్ళకోసం తన ఏజెంట్‌గా నియమించి, అన్ని లావాదేవీలను అతని ద్వారా నిర్వహిస్తున్నారని, అతని ఆన్‌లైన్ లావాదేవీలను పరిశీలిస్తే అసలు అవినీతి బయటపడుతుందని స్పష్టం చేశారు. జిల్లాలోని కొన్ని ప్రభుత్వ ఉపాధ్యాయులు స్థానికంగా నివసించకపోయినా హెచ్ఆర్ఏ కోసం వికారమైన పద్ధతుల్లో క్లెయిమ్ చేస్తూ వస్తున్నారని, దీనికి డీఈఓ మాధవి సహకరిస్తోందని వీటిలో కూడా ఆమె వాటా వసూళ్లకు పాల్పడుతోందని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయులు కొందరు అక్రమంగా ఫైనాన్స్ దందాలు చిట్టీలు నడుపుతున్నారని దీనికోసం కమాన్ దగ్గరలోని ఒక మెడికల్ షాపులో ఫైనాన్స్ వసూళ్ళకోసం ప్రత్యేక పుస్తకం ఏర్పాటు చేశారని ప్రతిరోజూ సాయంత్రం ఇందులోనుండి ఆమె వాటా వసూలు చేసుకుంటుందని ఈ విషయమై విచారణ జరిపితే డీఈఓ పాత్ర బయటపడుతుందని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకే జిల్లాలో మూడు సంవత్సరాలకే బదిలీ అనివార్యం. అయినా, డీఈఓ మాధవి గత ఐదు సంవత్సరాలుగా పెద్దపల్లిలో కొనసాగుతుండటం అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు .ఆమె ఎడిగా ఇతర జిల్లాకు చెందినవారైనా, పెద్దపల్లిలో ఎలా కొనసాగుతున్నారు? దీనిపై విద్యాశాఖ ఉన్నతాధికారులు సమాధానం ఇవ్వాలని ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఇప్పటికైనా డీఈఓ మాధవిని తక్షణం సస్పెండ్ చేసి, ఆమె అవినీతి కార్యకలాపాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రజా సంఘాలు, రైతు సంఘాలు, విద్యార్థి యువజన సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివైఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు సిలివేరు మధు, గూడెపు జనార్ధన్ రెడ్డి, రాజం మహంత క్రిష్ణ, రామగిరి మహేందర్, జంగా కిరణ్ రెడ్డి, పంజాల రవీందర్ గౌడ్, వెంకటేశ్వర్లు, కొమ్మ ఐలయ్య, పెద్దోల్లా ఐలయ్య, దాడి రవీందర్, ఆలుబోజు రాజేందర్, దొడ్ల రాజయ్య, తీగల అశోక్ గౌడ్, మేరుగు కనకయ్య, కంచి శ్రీనివాస్, ఎల్లేష్ గౌడ్, అనిల్, గంగిపెల్లి సాగర్, శ్యామ్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎంఎస్ ఏరియా ఇంచార్జీ కార్యదర్శిగా శ్రీనివాస్



యైటింక్లయిన్ కాలని జూన్ 03 (జనంసాక్షి) : ఆర్జీ-2 ఏరియా ఇంచార్జీ కార్యదర్శిగా ఓసీపీ-3 ప్రాజెక్టులో ఫిట్టర్‌గా పని చేస్తున్న గట్లు శ్రీనివాస్ నియమించినట్లు బీఎంఎస్ నాయకులు ఉత్తర్వులు అందజేశారు. మంగళవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనకు నియమాక ఉత్తర్వులను అందజేశారు. ఇటీవల జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన సింగరేణి కోల్ మైన్స్ కార్మిక్ సంఘ్ (బీఎంఎస్) నాయకులు మంద రమాకాంత్, బీఎంఎస్ కార్యదర్శి యాదగిరి సత్తయ్య, జనరల్ సెక్రటరీ యతిపతి సారంగపాణిలు ఏరియా ఇంచార్జీ కార్యదర్శిగా గట్టు శ్రీనివాస్‌ను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. తన నియమాకానికి సహకరించిన నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నియామక పత్రం అందించిన వారిలో రమాకాంత్, యతిపతి సారంగపాణి, డివిజన్ ఉపాధ్యాక్షుడు వడ్డేపల్లి కుమారస్వామి, రౌతు రమేష్, కర్రావుల మహేష్, సంపత్ యాదవ్, ఆరుకాల ప్రసాద్, పాక కృష్ణ, ఎస్. నర్సింహా, శివాజీ ఉన్నారు.



# రాఘవపూర్ లో నాణ్యమైన విత్తనాలను రైతులకు పంపిణీ

**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం రాఘవాపూర్ రైతు వేదికలో గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం కార్యక్రమంలో భాగంగా కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ శ్రీ శ్రీధర్ సిద్ది చేతుల మీదుగా రైతులకు 10 కిలోల బరువు కలిగిన 46 వరి విత్తన సంచులను మరియు 23 పెసర్ల విత్తన సంచులను రైతులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) : పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని చాంబర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడానికి మనమంతా కలిసి కృషి చేయాలని, సింగల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో నిషేధించాలని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ స్టీల్ టిఫిన్ బాక్స్, స్టీల్ బాటిల్, క్లాత్ బ్యాగ్ వినియోగించాలని, ప్లాస్టిక్ వస్తువుల వాడకం పూర్తిస్థాయిలో తగ్గించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో మురుగునీటి శుద్ధి 100% జరిగేలా అమృత్ పథకం కింద పలుచోట్ల సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను నిర్మిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నిర్మాణాల కూల్చి వేతల వ్యర్థాల నిర్వహణ ప్రణాళిక బద్ధంగా చేసినట్లయితే మనకు అవసరమైన కొత్త పరికరాలను తయారు చేయవచ్చని, ఈ వ్యర్థాల నిర్వహణ కోసం స్థానిక మున్సిపల్ అధికారులను లేదా 18001201159 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని, పారిశ్రామక వ్యర్థాలను నదుల్లోకి చెరువులోకి వదలకుండా నదులను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్క పౌరునికి పర్యావరణ పరిరక్షణ బాధ్యత ఉండాలని, మనందరి సమిష్టి కృషి ఫలితం గానే మెరుగైన పర్యావరణం మన భవిష్యత్తు తరాలకు అందించడానికి సాధ్యం అవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బిక్షపతి, అసిస్టెంట్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరేష్, అసిస్టెంట్ సైంటిస్ట్ కనుక జ్యోతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే దంపతులు..



రామగుండం, జనంసాక్షి : రామగుండం పట్టణంలోని బీ పవర్ హౌస్ బైపాసు రోడ్డులోని. గుట్టపై ఇటీవల వెలసిన దనుర్భాన ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. అయన సతీమణి మనాలి ఠాకూర్ లు మంగళవారం సందర్శించి. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలని. ఎత్తైన కొండమీద 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఆలయ పనులలో వేగం పెంచి సకాలంలో పనులు పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులు. కాంట్రాక్టర్ కు సూచించారు వీరి వెంట గ్రంథాలయ చెర్మెన్ అన్నయ్య గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.


## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటి కార్యదర్శి అలుగు వర్షిని తొలగించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనంసాక్షి)**
తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శి అలుగు వర్షిని తొలగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు అన్నారు.కార్యదర్శి ఐఏఎస్ అధికారి డాక్టర్ వి.ఎస్ అలుగు వర్షిని ని కార్యదర్శి నుంచి తొలగించాలి మరియు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేసి శిక్షించాలని మండిపడ్డారు.తెలంగాణ సోషల్ వెల్ఫేర్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ వి ఎస్ అలుగు వర్షిని ఈమధ్య రెసిడెన్షియల్లో చదువుతున్న పేద ఎస్సీ ఎస్టి బీసీ,మైనారిటీ విద్యార్థులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు ఎస్సీ ఎస్టీ విద్యార్థులను అవమాన పరిచే విధంగా ఉన్నాయని. విద్యార్థుల తో మరుగుదొడ్లు కడిగిపిస్తే తప్పేంటి అని వాళ్ళు వారి ఇంట్లో ఏ ఏ పనులు చేస్తారో ఆ పనులు హాస్టల్లలో తరగతిలో గదుల్లో కూడా చేయాలని నిస్సిగ్గుగా విద్యార్థులను అవమానించారని అన్నారు. ముఖ్యమంత్రి,,మంత్రుల పిల్లలు చదువుతున్న పాఠశాలల విద్యార్థులను ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడతారా కేవలం ఎస్సీ ఎస్టీ పేద పిల్లలపైనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చాలా దుర్మార్గం. విద్యార్థుల పట్ల ఇలాంటి కుల అహంకార ధోరణి ఉండడం సిగ్గుచేటని. బ్యూరోక్రసి లో చాలామంది మనువాద మనస్తత్వంతో ఉండడం వల్లనే ఇలా ప్రవర్తిస్తున్నారని విద్య హక్కు చట్టం ప్రకారం విద్యార్థి చేత పని చేయించిన తల్లిదండ్రుల పైనే కేసు పెట్టాలని చట్టం చెబుతుంటే విద్యార్థుల చేత మరుగుదొడ్లు కడిగిస్తానని, బాలల హక్కులు కాలరాస్తున్న వర్షిని తొలగిస్తూ ఆమెను రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అంటే అంత చులకనగా కనిపిస్తున్నారా అని అడిగిన తల్లిదండ్రులను కూడా బెదిరించి వారి అడ్మిషన్ రద్దు చేస్తామని హెచ్చరించడం ప్రజాస్వామ్యంగా ప్రభుత్వం భావిస్తుందా ఇలాంటి అధికారులను కొనసాగించడం రాష్ట్ర ప్రభుత్వనికి మచ్చగా మారుతుందని . దళితుల పట్ల ప్రభుత్వ తీరును బహిర్గత పరుస్తుందని ఐఏఎస్ అధికారిని వర్షిని పై రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్, దళిత బహుజన సంఘాలు, విద్యార్థి సంఘాలతో ఉద్యమాలు చేసి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ప్రకటన చేసిన వారిలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తొల్ల గంగారం, బామ్ సేఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుబాసి నరేందర్, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,బివిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జివిఎం విటల్, తదితరులు ఉన్నారు.



## అటవీ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు

**గాంధారి, జూన్ 3 (జనంసాక్షి)**
గాంధారి మండలంలో అడవిలోని చెట్లను నరికివేసి భూములను ఆక్రమించుకుంటు, అటవీ అధికారులను యొక్క విధులకు ఆటంకం కలిగిస్తూ, పర్యావరణాన్ని దెబ్బతీస్తూ అటవీ సంపాదన కొల్లగొడుతూ అడవిని రక్షిస్తున్న అటవీ సిబ్బందిని బెదిరించే ఎవరినైనా ఉపేక్షించేది లేదు.
వారి వాహనాలు సీజ్ చేసి, అడవి చెట్లను నరికివేసిన, భూములు చదును చేసిన వారిని బెదిరించేవారిని నాన్ బెయిలబుల్కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని, గాంధారి ఎస్ ఐ బి.ఆంజనేయులు హెచ్చరించారు. గతరెండు రోజుల క్రితం అటవీ సిబ్బందిని అడ్డుకుని విధులకి ఆటంకం కల్గించిన గుడివెనుక తండా, బానోతు రంగు, తిమ్మాపూర్ శివారులో అటవీ ప్రాంతాన్ని చదును చేస్తున్న జాట్రోతు శ్రీను, సోమారం తండా వారిపై కేసు నమోదు చేసినామని తెలిపినారు. ఎస్ఐ తెలిపారు.




## రెవెన్యూ సదస్సు భాగంగా మొదటి రోజు 52 దరఖాస్తులు

**గంభీరావుపేట జూన్ 3 (జనం సాక్షి):**
రాష్ట్ర మండలంలోని ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టంలో భాగంగా మంగళవారం రోజు కద్దు లింగంపల్లి, రామానుజపూర్, మల్లారెడ్డి పేట, మొదటిరోజు రెవెన్యూ సదస్సులు, ఎమ్మార్వో మారుతి రెడ్డి సమక్షంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో 52 దరఖాస్తులు , అందాయని ఎమ్మార్వో తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా ప్రోత్సహించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనం సాక్షి)**
ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారులకు, ఇంటి నిర్మాణానికి ముగ్గు వేసి మంజూరి పత్రాలు అంధ జేశారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని పిట్టల రాధిక కలెక్టర్ లబ్ధిదారురాలికి అందజేశారు.ఈ కార్యక్రమంలో పిడి.విజయపాల్ రెడ్డి, ఎంపీడీవో, తాసిల్దార్, మరియు ప్రత్యేక అధికారి, హౌసింగ్ ఎఇ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల వద్దకే రెవెన్యూ యాత్రాంగం



**పిట్లం,జూన్03,(జనం సాక్షి)**
రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ తహసిల్దార్ సత్యనారాయణ తెలిపారు.మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి,అల్లాపూర్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ సదస్సులో మొత్తం 9 అప్లికేషన్ లు వచ్చినట్లు తెలిపారు.ఈ సదస్సుల్లో రైతులకు భూమికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న తెలుపవచ్చు అని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో గిర్దావర్ శీతల్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చందపల్లిలో సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని ప్రాంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి. అన్నా ప్రసన్న కుమారి

**పెద్దపల్లి,జూన్ 03(జనంసాక్షి) :**
చందపల్లి లోని బస్తీ దవాఖానా యందు సమగ్ర ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ జి అన్నా ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ ఆరోగ్య శిబిరాలు రోజుకు ఒక గ్రామము లేదా అర్బన్ వార్డు యందు 100 రోజుల వరకు నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. మంగళవారం జరిగిన సమగ్ర ఆరోగ్య శిబిరంలో 83 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వీరికి వివిద ఆరోగ్య పరీక్షలు డయాబెటిస్, బి.పి., హిమోగ్లోబిన్, ర్యాండమ్ బ్లడ్ శాంపిల్ పరీక్షలు మరియు క్షయ వ్యాది నిర్దారణకు స్పూటమ్ పరీక్షలు, ఎక్స్ రే కూడా నిర్వహించారు. వీటితో పాటు పురుషులు మరియు స్త్రీలకు సోకే జననేంద్రియాల అంటువ్యాదులు, తెల్లబట్ట అయ్యేవారికి కూడా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తెలియ జేశారు.ఈ కార్యక్రమములో డా. కె.వి. సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అదికారి (ఎన్.టి.ఇ.పి.), డా. శ్రవణ్ కుమార్, ఆరోగ్య అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాగినేడు, డా. స్వరూప కిరణ్, స్థానిక వైద్యాధికారి, శంకర్ ఐ సి టి సి కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్లు మరియు ఇతర సిబ్బంది, ఎన్జీవోస్ పాల్గొన్నారు.



## ఈనెల 8న హైదరాబాద్ లో పరుగు పందెం పోటీలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 3 (జనంసాక్షి)**



రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ కార్యాలయము, కామారెడ్డి జిల్లా తెలియజేయునది సొసైటీ ఫర్ తెలంగాణా రన్నర్లు ఆద్వర్యంలో ఈ నెల 08.న నెక్లెస్ రోడ్, హైదరాబాద్ లో 3 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు 21 కిలోమీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహిస్తున్నారని. ఈ పరుగు పందెం పోటీలు ఫిట్నెస్ను ప్రోత్సహించడంలో మరియు అథ్లెట్లు మరియు పౌరులు ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడానికి ప్రోత్సహించడానికి సహాయపడుతుంది అని తెలియజేశారు.ఈ తెలంగాణా రన్నర్లు ఆసక్తి గల క్రీడాకారులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి మంగళవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. పూర్తీ వివరాల కొరకు సొసైటీ ఫర్ తెలంగాణా రన్నర్లు ఫోన్ నంబర్ : 9849493010 ను సంప్రదించాలని తెలిపారు.

## గోవులను తరలించకుండా వధించకుండా తగు చర్యలు తీసుకోవాలి

**నాగిరెడ్డిపేట్,జూన్ 3 జనం సాక్షి**
రానున్న బక్రీద్ పండగ సందర్భంగా అక్రమంగా గోవులు తరలింపు గురించి మండల బిజెపి నాయకులు గురువారం స్థానిక ఎస్సై మల్లారెడ్డి,తాసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా గోవులను వధించి ఇతర ప్రాంతాలైనటువంటి హైదరాబాద్,మెదక్,కామారెడ్డి, ఎల్లారెడ్డి తదితర ప్రాంతాలకు గోవు మాంసాన్ని తరలించడం జరుగుతుంది.ఇలాంటి చర్యల వల్ల హిందువుల యొక్క మనోభావాలు దెబ్బతింటున్నాయని దానితో హింసాత్మక సంఘటనలు జరిగే ప్రమాదాలు ఉన్నందున అక్రమ గోవు మాంసాన్ని తరలించకుండా అలాగే గోవులను వధించే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రంలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు శ్రీకాంత్ నాయకులు కిషన్, ఈశ్వర్,భాస్కర్,రాజు,అనిల్, రెడ్డి,సాయిలు,బాల్ సింగ్, లింగం, సత్యనారాయణ, గోపాల్,రాజు,విష్ణు,ప్రవీణ్ రాజు,నాగరాజుగౌడ్లు పాల్గొన్నారు.



## జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ : తాసిల్దార్ ఆర్ సురేష్



**ముస్తాబాద్ జూన్ 3 (జనంసాక్షి):** ముస్తాబాద్ మండలంలో చిప్పలపల్లి. కొండాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ భూ సదస్సుల కార్యక్రమంలో పాల్గొన్న మండల రెవెన్యూ అధికారి ఆర్ సురేష్, డిటి అపర్ణ.భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు మండల తాసిల్దార్ ఆర్ సురేష్ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, భూ హక్కుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం వినియోగించు కొని జూన్ 3 నుంచి జూన్ 20 వరకు ప్రతి మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిం చడం జరుగుతుందని, వీటి ద్వారా ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ నెంబర్ భూమికి సంబంధించిన అన్ని వివరాలతో అందించడం జరుగుతుందని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రస్తుతం భూమి ఎవరి కబ్జాలో ఉంటే పంచనామా నిర్వహించి స్థానికంగా విచారణ చేసి వారికి పట్టాలు అందించేందుకు చర్యలు చేపట్టి భూ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. భూముల మ్యూటేషన్ సమయంలో కుటుంబ సభ్యులందరికీ తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని, 30 రోజుల లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా చట్టంలో మార్పులు తీసుకొని వచ్చామని అన్నారు. భూ యాజమాన్య వివాదాలను గతంలో సివిల్ కోర్టులో మాత్రమే పరిష్కారం ఉండేదని, ప్రభుత్వం తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు రెవెన్యూ కోర్టులను మళ్లీ ప్రవేశ పెట్టిందని అన్నారు. డిటి అపర్ణ, ఆర్ ఐ రఘు, సుమలత , శ్రీనివాస్, నరేష్, మాజీ సర్పంచులు, గాద్చర్ల దేవయ్య, పి ఏ సి డైరెక్టర్ గాద్చుల రామచంద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేవి రెడ్డి, కరుణాకర్, గాదం రా జు, గ్రామస్తులు మధ్య సంఖ్యలో పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తంను సద్వినియోగం చేసుకోవాలి

### సాలూర మండల ఏవో కేతావత్ శ్వేత

**బోధన్, జూన్ 3 ( జనంసాక్షి ) :** జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో విస్తృతంగా అమలులో భాగంగా పంట సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ సంవత్సరం "నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారిని కేతావత్ శ్వేతా కోరారు. మంగళవారం సాలూర మండలం సాలూర గ్రామంలో విత్తన పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ, ప్రతీ పంటలో నాణ్యమైన విత్తనాన్ని వాడినపుడు దిగుబడులు కనీసం 10-15 శాతం వరకు పెరిగే అవకాశాన్ని రైతులకు తెలియజేయడమన్నారు. రైతులు ఒకసారి నాణ్యమైన విత్తనాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం ద్వారా సేకరించి, కొన్ని సాగు సాంకేతికతలను పాటిస్తే అదే విత్తనాన్ని 2-3 సంవత్సరాల వరకు వాడుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి రెవెన్యూ గ్రామంలో ఎంపికైన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేసిన నాణ్యమైన విత్తనం అందించడం జరుగుతుందన్నారు. ఎంపికైన రైతులకు విత్తనోత్పత్తిపై వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు ఎప్పటికప్పుడు అందించబడతాయన్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ విధంగా విత్తన సాంకేతికతను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ద్వారా, రానున్న 2-3 సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధిని సాధించడమే కాక, తెలంగాణ రాష్ట్రాన్ని విత్తన భద్రతలో దేశానికి ఆదర్శంగా నిలిపే లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని కేతావత్ శ్వేతా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రుద్రూరు ప్రాంతీయ వారి పరిశోధన సంస్థ స్థానం శాస్త్రవేత్త డా. రమ్యా రాథోడ్, సాలూర మండల వ్యవసాయ శాఖ అధికారిని కేతావత్ శ్వేత, బోధన్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చీల శంకర్, సాలూర సహకార సంఘ ఛైర్మన్ అల్లె జనార్దన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## విలాసాగర్ గ్రామంలో భూ భారతి -రెవిన్యూ సదస్సులు..

### జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి..

**జమ్మికుంట, జూన్ 3 (జనంసాక్షి):** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో మంగళవారం రోజున నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మొత్తం 71 దరఖాస్తులు వివిధ భూ సమస్యలపై రావడం జరిగిందని తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. అలాగే ఈ సదస్సును రెవెన్యూ డివిజన్ అధికారి పర్యవేక్షించారన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నల్ల వెంకట రెడ్డి, నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ ,గిర్దావర్లు సత్యనారాయణ , శంకర్ , ఎం పి ఎస్ ఓ, సర్వేయర్ ఇతర రెవిన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జంలం చెరువును ముదిరాజ్ సంఘానికి కేటాయించాలని వినతి

### ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న



**ఎడపల్లి, జూన్ 3 ( జనంసాక్షి ) :** జంలంలో ఉన్న చెరువును ఎడపల్లి మత్స్య కారుల సంఘం కబ్జాలో ఉందని దాన్ని విడిపించి జంలం ముదిరాజ్ సంఘానికి కేటాయించాలని కోరుతూ మంగళవారం గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ముదిరాజ్ సంఘం ప్రతినిధులు ఎడపల్లి మండల తహశీల్దార్ దత్తాత్రికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న మాట్లాడుతూ, జంలం గ్రామంలో ముదిరాజ్ కులానికి చెందిన 100 కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయన్నారు. ప్రత్యేక రెవెన్యూ గ్రామం అయిన జంలం శివారులో రెండు చెరువులు ఉన్నాయని, వాటిలో సుమారు 30 ఎకరాల పైగా విస్తీర్ణం గల పెద్ద చెరువు ఉందన్నారు. ప్రస్తుతం ఆ చెరువు మత్స్యకారుల సంఘం ఎడపల్లి కబ్జాలో ఉందని అందువల్ల ఆ చెరువును జంలం ముదిరాజ్ కులస్తులకు కేటాయించే విధంగా రెవెన్యూ మత్స్యశాఖ అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే గ్రామానికి ఇరు వైపులా రెండు చెరువు కట్టలపై పండ్ల మొక్కలను ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసి ముదిరాజ్ కుటుంబాలకు ఉపాది కల్పించాలని సున్నపు ఒడ్డెన్న కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదవెల్లి జనార్ధన్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సున్నం అశోక్, సీపతి మల్లేష్, స్వామి, గేటు సాయిలు తదితరులు పాల్గొన్నారు.


## జంలం ఆంజనేయస్వామి ఆలయ భూములకు కౌలు వేలం పాట

**ఎడపల్లి, జూన్ 3 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం జంలం గ్రామానికి చెందిన ఆంజనేయస్వామి ఆలయ భూములకు సంబంధించి మంగళవారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కమల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించారు. ఈ మేరకు ఆంజనేయస్వామి ఆలయం కు సంబంధించి గల ఐదు ఎకరాల వ్యవసాయ భూమిలో కౌలు నిర్వహించుకునేందుకు ఎండోమెంట్ అధికారులు కౌలు వేలంపాటను నిర్వహించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు సంవత్సరం కౌలుకు గాను అత్యధిక డబ్బులు చెల్లించి కౌలు వేలంను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సాయిలు ముదిరాజ్, ఎండోమెంట్ సిబ్బంది బాలయ్య, మాజీ సర్పంచులు దొడ్డి శ్రీనివాస్, ఎల్ల సాయిలు, మాజీ ఎంపీపీ గైని పోచయ్య, గ్రామస్తులు సుదర్శన్, సాయిలు, సలీం తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్



**ఎడపల్లి, జూన్ 3 ( జనంసాక్షి ) :** ప్రభుత్వం రైతుల సమస్యలను దృష్టిలో పెట్టు కొని నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. మంగళ వారం ఎడపల్లి మండలం జంలం గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ప్రభుత్వం రైతుల కోసం భూభారతి చట్టాన్ని రూపొందించడం జరిగిందని అందులో భాగంగానే రైతుల సమస్యలు పరిష్కార దిశగా చేసేందుకు ప్రతీ మండలంలో రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సదస్సులలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను నేరుగా రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్య పరిష్కారంకు చర్యలు చూపే విధంగా అధికారులు దృష్టి సారిం చడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ అధికారుల సూచించిన తేదీలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని అందువల్ల రైతులు ఎలాంటి భయాం దోళనకు గురి కాకుండా తమ గ్రామంలో కేటాయించిన తేదీలలో రెవెన్యూ సదస్సులో హాజరై తమ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. భూ సమ స్యల పరిష్కారంకు రెవెన్యూ శాఖలో ఎంతగానో దోహదపడతాయని ఈ సదస్సులో రైతులు ఇచ్చిన సమస్యకు ఎలాంటి రుసుము సైతం చెల్లించే అవకాశం ఉండదని అందువల్ల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల తహశీల్దార్ దత్తాత్రి, డిప్యూటీ తహశీల్దార్ అనుష, ఆర్ఐ ప్రకాష్, ఏఎస్ఓ ఆలియా, సాయిబాబా, జంలం శివారు రైతులు పాల్గొన్నారు. నేడు నిర్వహించిన రెవెన్యూ శాఖల 20 సమస్యలు పరిష్కార కోసం వచ్చినట్లు ఎడపల్లి మండలం తహశీల్దార్ దత్తాత్రి వివరించారు.

# పేద ప్రజల సంక్షేమం..

O నగర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలి..

O రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..





గోదావరిఖని, జనంసాక్షి :
పేద ప్రజల సంక్షేమం, నగర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్ అన్నారు.ఎన్‌టిపిసి మిలీనియం హాల్‌లో మంగళవారం రామగుండం నగరపాలక సంస్థతో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అండ్ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీతో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాధ్యత క్షేత్ర స్థాయిలోపని చేస్తున్నమున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని అన్నారు.అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు.పారిశుధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం, నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టంగా పారిశుధ్య సేవలు అందించాలని అన్నారు.నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుధ్య సిబ్బంది, వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్దత తో పనిచేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు. చీకట్లో అవాంఛనీయ సంఘటనలు నియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని అన్నారు.రాబోయే వర్షాకాలం దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు.ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో, సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు.రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా, పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే ప్రహరీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్‌టిపిసి అధికారులను ఆదేశించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి, వాటి సంరక్షణా చర్యలు చేపట్టాలని అన్నారు.శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్‌టిపిసి అధికారులను కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని రామగుండం ఎంఆర్ఓను ఆదేశించారు. గ్రామాల నుండి రాజీవ్ రహదారిలోకి ప్రవేశించే క్రమంలో తరచుగా ప్రమాదాలకు గురవుతున్న నేపథ్యంలో అవసరమమైన చోట్ల గ్రామ రహదారిపై స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని ఆర్ అండ్ బి అధికారులు, హెచ్‌కెఆర్ సంస్థ ప్రతినిధులకు సూచించారు.లారీలు మెయిన్ రోడ్ల ప్రక్కన నిలపకుండా ఆటోనగర్‌లోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులను ఆదేశించారు.రాజీవ్ రహదారి వెంబడి రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ టవర్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు.మల్కాపూర్ శివారులో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి వీలుగా లోతట్టు ప్రాంతాన్ని మట్టితో పూడ్చి చదును చేయాలని సింగరేణి అధికారులను కోరారు.అమృత్ 2.0పథకం కింద చేపడుతున్న ఎస్‌టిపిసి నిర్మాణ పనులను వేగిరం చేయాలని అన్నారు.గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ వర్షాకాలంలో శాంతినగర్ ప్రాంతం ముంపునకు గురికాకుండా నాలా నిర్మాణం చేపట్టాలని ఆర్ఎఫ్‌సిఎల్ అధికారులను ఆదేశించారు.ఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ ఎంఎల్ఎకు వివరించారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పనితీరు కనబర్చిన వార్డు అధికారులకు, వివిధ విభాగాల అధికారులకు, సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎసిపిలు ఎం.రమేష్, సిహెచ్ శ్రీనివాస్, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి,ఎస్ఇ శివానంద్, ఇఇ రామన్, ఎసిపి శ్రీహరి, రామగుండం తహశీల్దార్ దత్తుప్రసాద్,ఎన్‌టిపిసి అధికారులు మయాంక్, బాలసుబ్రహ్మణ్యన్, సూర్యనారాయణ ,ప్రవీణ్‌చౌదరి, సింగరేణి అధికారులు వసంత్‌కుమార్, సునీత, ధనుంజయ్, సాంబశివరావు, కుమారస్వామి, సత్యారావు, ఎన్‌పిడిసిఎల్, డిఇ ప్రభాకర్, ఎడిఇలు వెంకటేశ్వర్లు, రమేష్, డిఎఫ్ఓ శివయ్య, ఎఫ్ఆర్ఓఎం వి.నాయక్, ఆర్ అండ్ బి అధికారులు జావీద్, హెచ్‌కెఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ..

## కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ..



**గోదావరిఖని, జనంసాక్షి :**
పారిశుధ్య సిబ్బంది సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య విభాగంలో డ్రెయిన్ క్లీనర్‌లుగా పని చేస్తున్న 18 మందికి ఆయుష్మాన్ హెల్త్ కార్డులను ఆమె పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చే రూ.10 లక్షల అదనంగా ఆయుష్మాన్ హెల్త్ కార్డ్ ద్వారా మరో ఐదు లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందుకోవచ్చని తెలిపారు. త్వరలోనే మరికొంత మంది డ్రెయిన్ క్లీనర్లకు కూడా ఈకార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ , ప్రైవేటు వైద్య సంస్థల సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల కొరకు వైద్య శిబిరాలు కూడా నిర్వహిం చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఇఇ రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇగ భూషణం, కుమార స్వామి , కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సుద్దాలలో భూభారతి రెవెన్యూ సదస్సు

- రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం
- నాయబ్ తహసిల్దార్ అన్నపురెడ్డిరాకేష్

**సుల్తానాబాద్,జూన్ 03(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని నాయబ్ తహసిల్దార్ అన్నపురెడ్డి రాకేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సుద్దాల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్,మూడు నుండి 17 వరకు నిర్వహించే భూభారతి రెవెన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సుద్దాల గ్రామ శివారులోని వివిధ రైతులు వారి సమస్యల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు వెంటనే భూ సమస్యలను పరిష్కారం చేస్తామని తెలిపారు. గత కొంతకాలంగా అపరిష్కృతంగా ఉన్నటువంటి భూమి సమస్యలతో పాటు రైతులకు ఉన్నటువంటి వివిధ రకాల సమస్యలను అడిగి తెలుసుకుని, రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి పరిష్కారం చేస్తామన్నారు. దరఖాస్తు దారులు నేరుగా రిసిప్ట్ పొందాలని డిప్యూటీ తాసిల్దార్ అన్నపురెడ్డిరాకేష్ సూచించారు. సుద్దాల గ్రామంలో జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు భారీగా హాజరై దరఖాస్తులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది అరుణ్ తో పాటు తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

## బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ రాజయ్య

సుల్తానాబాద్,జూన్ 03(జనంసాక్షి) :
ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థినీ విద్యార్థులకునాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య సూచించారు. మంగళవారం బడి బాటలో భాగంగా మండలంలోని ఐత్రాజ్పల్లి, గర్రెపల్లి చిన్న బొంకూర్ పేరుకపల్లి అశోక్ నగర్ కాట్నపల్లి గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని విద్యను పొందాలన్నారు. పూసాల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజని తన కుమార్తెను తాను పనిచేస్తున్న పాఠశాలలో ఐదో తరగతిలో చేర్పించి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే మన గ్రామానికి చెందిన విద్యార్థిని విద్యార్థులను చేర్పించాలని ప్రజలకు సూచించారు. ఎస్ జి టి యు రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ మాట్లాడుతూ ప్రతిరోజు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తే నాణ్యమైన విద్య అందించే బాధ్యత మాది అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్ జి టి యూనియన్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దొడ్డ శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆకుల కిషన్, తుల సుధాకర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విజయేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి ,గోన సత్యం ఉపాధ్యాయులు రవీందర్ ,ఆంజనేయులు ,పరుశురాం, శ్రీలత ,జయ తో పాటు మాజీ ఎంపీటీసీ సభ్యులు దీకొండ భూమేష్, వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.



# దొరల కోసం తెచ్చిన ధరణికి ఇక స్వస్తి

○ రైతుల కోసం తెచ్చిన భూభారతిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

○ రామగుండంను నంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తా : రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..




రామగుండం, జనంసాక్షి :
దొరల భూములను కాపాడటంకోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ ను.ప్రజా పాలనలో స్వస్తి పలుకుడెనని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింగ్ అన్నారు.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ పరిది మల్యాల పల్లి. అంతర్గాం మండలంలోని ఎగ్లాస్ పూర్ గ్రామాలలో మంగళవారం భూ భారతి పోర్టల్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. భూ బారతి రెవెన్యూ సదస్సులు ప్రతి గ్రామంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తారని.రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం తెచ్చిన ఈ అవకాశాన్ని భూ సమస్యలున్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించి పోర్టల్ లో నిక్షిక్షిప్తం చేసి రైతుకు రసీదు సైతం ఇస్తామన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇస్తే పది సంవత్సరాలు దొరల గడిలలో రాష్ట్రం బంధీ అయిందని. బీ ఆర్ ఎస్ తెచ్చిన ధరణి తో దొరలు తిరిగి ఊర్లలోకి వచ్చారాని. దొరల పాలనను తరిమి ప్రజలు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనను తెచ్చుకున్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక మండలంలోని బ్రాహ్మణపల్లి లోని ఎత్తిపోతల పథకం ద్వారా సాగు నిరందించి యాసంగిలో పాలకుర్తి. అంతర్గాం మండలాలలో 56 వేయిల మెట్రిక్ టన్నుల వడ్లు పండించారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రతి గింజా కొని. సన్న వడ్లకు బోనస్ సైతం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.ఆదర్శ వంతమైన పాలన నందిస్తూ దేశంలో రాష్ట్రాన్ని. రాష్ట్రంలో రామగుండం నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలుపుతామన్నారు. నియోజకవర్గం లో 80కోట్లతో తారు రోడ్లు. 230 కోట్లతో ఇంటిగ్రెటెడ్ పాఠశాలలను నిర్మించేందుకు శ్రీకారం చుట్టామని. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు త్వరలోనే ఇస్తామని. రేషన్ శాపుల ద్వారా పేదలకు సన్నబియ్యం.త్వరలో 9 రకాల నిత్యావసర సరుకులు అందిస్తామని. రాష్ట్రంలో 7న్నర కోట్ల అప్పుల ఉబిలోకి నెట్టి కనీసం ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి తెచ్చి బీ ఆర్ ఎస్ పార్టీ అప్పుల తెలంగాణగా మార్చిందని విమర్శించారు. మళ్ళీ తిరిగి ఊర్లలోకి బీజేపీ.బీ ఆర్ ఎస్ దొంగలు వస్తున్నారని ప్రజలే వారికి బుద్ది చెప్పాలని అన్నారు.కేసిఆర్ సంపాదించిన పైసలు. పదవుల కోసం అన్న. చెల్లెలు కొట్లాడుకుంటూ వేరే పార్టీ పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు.రామగుండం లో నూతన విద్యుత్ ప్లాంట్లు నిర్మించి వెలుగుల రామగుండంగా తయారు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చెర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్. తహసీల్దార్ లు తూం రవీందర్ పటేల్. ధత్తు ప్రసాద్.అధికారులు. కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు. కాంగ్రెస్ నాయకులు. రైతులు పాల్గొన్నారు




## ‘ఖని’ కృష్ణవేణి వికాస్ సంచలనం..

○ జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో ‘మోక్షిత్’కు 2835 ర్యాంక్..

○ చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల..

గోదావరిఖని, జనంసాక్షి :
కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఆల్ ఇండియా స్థాయిలో ప్రతిభ చాటింది.సోమవారం విడుదల అయిన జేఈఈ ఫలితాల్లో ‘రాచపల్లి మోక్షిత్’ 2835 ర్యాంక్ సాధించాడు.ఈ మేరకు మంగళవారం కళాశాలలో చైర్మన్ డాక్టర్ రవికుమార్ నాగండ్ల సూచన మేర ర్యాంకర్ మోక్షిత్‌ను ప్రిన్సిపల్ ఎం.వెంకన్న ఘనంగా సన్మానించారు.శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి మిఠాయి తినిపించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ టీచింగ్ మెథడ్స్, ఎంట్రన్స్ బుక్స్ ద్వారా ఆల్ ఇండియా ర్యాంకులు గత పది ఏండ్లుగా సాధ్యమవుతున్నట్టు తెలిపారు.కళాశాలను స్థాపించి 12 సంవత్సరాలుగా అన్ని రకాల ఎంట్రెన్స్ పరీక్షలలో, ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామ్స్ ఫలితాలలో ప్రభంజనం సృష్టిస్తున్నదని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తుండడం ఆనందాన్ని కలిగిస్తున్నదని అన్నారు.కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల గోదావరిఖని ప్రాంతంలో విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే విద్యాలయంగా కీర్తింపబడడం..విద్యార్థుల విజయంపట్ల తమ బాధ్యతను రెట్టింపు చేస్తున్నదని తెలిపారు.కోల్‌బెల్ట్ ఆణిముత్యాలకు కృష్ణవేణి వికాస్ పదును పెట్టే సరస్వతి నిలయమని ప్రశంసించారు.దేశంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థి మోక్షిత్ 2835 ర్యాంకు సాధించడం చరిత్రపుటల్లో లిఖించే సంతోషమైన సందర్భంగా అభివర్ణించారు.ఈ సన్మాన కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, ఆఫీస్ స్టాఫ్, ర్యాంకర్ మోక్షిత్ మాతృమూర్తి వసంత పాల్గొన్నారు.




# నల్లనేల ఎర్రసూర్యుడు మునీర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఉత్తర తెలంగాణలోని బొగ్గు గని ప్రాంత ప్రజల పక్షాన జీవితాంతం పోరాడిన ఎర్ర సూర్యుడు మునీర్ అని అఖిలపక్ష నాయకులు కొని యాడారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.విద్యార్థి,యువజన నాయకుడిగా అలుపెరుగని పోరాటాలు చేసి అనేక సమస్యలు పరిష్కరించాడని వెల్లడించారు.ప్రభుత్వ నిర్బంధాల్ని ఎదుర్కొంటూ, ప్రజల కోసమే చివరిశ్వాస వరకు పోరాడిన గొప్ప నాయకుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడిన మునీర్ పై అనేక అక్రమ కేసులు నమోదు చేసి, తీవ్రమైన చిత్రహింసలు పెట్టినా, జైలు గోడలు ఆయనను భయపెట్టలేక పోయిందని వెల్లడించారు. కోల్ బెల్ట్ ప్రముఖ విలేకరిగా అనేక మానవీయ కథనాలు రాశాడని, భూమి పొరల్లోకి వెళ్లి నల్ల బంగారాన్ని వెలికి తీసే కార్మికుల కష్టాలను,కన్నీళ్లను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మానవతా వాదికి మరణం లేదని వారు వెల్లడించారు.విలేకరుల సమావేశంలో ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అక్షర ఫౌండేషన్ అధ్యక్షుడు మాదాసి రామమూర్తి, ఐజేయు జాతీయ నాయకుడు ఎం.వంశీ, గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల నారాయణ, టీబీజీకేఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలాడి శ్రీనివాసరావు, సిఐటియు రాష్ట్ర నాయకులు నరహరి, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ.కృష్ణ, ఐఎఫ్‌టియు జాతీయ కార్యదర్శి కె.విశ్వనాథ్, టియుసిఐ రాష్ట్ర నాయకుడు తోకల రమేష్, సింగరేణి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ పులిమోహన్, అరసం రాష్ట్ర కార్యదర్శి ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి నాయకుడు రాజయ్య, మాల మహానాడు మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ కుమార్, అంబేద్కర్ విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు ఎరుకల లక్ష్మయ్య, నాయకులు సత్య నారాయణరెడ్డి, రాజమౌళి, పులిపాక శంకర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**ఈనెల 6న సంస్మరణ సభ:**
ప్రముఖ జర్నలిస్ట్ ఎండి మునీర్ సంస్మరణ సభ ఈనెల 6న గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్నట్టు ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పూదరి కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి కే.స్వామి, అక్షర ఫౌండేషన్, చేతన సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షులు మాదాసి రామమూర్తి, మల్లవరపుల వంశీ సంయుక్తంగా వెల్లడిం చారు. కార్మికులు, కార్మిక నాయకులు, రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, దళిత, బహుజన, స్వచ్ఛంద సంస్థలు, సాంస్కృతిక, కళా సంఘాలకు చెందినవారు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జనగామను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలి..

సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు రమేష్‌కుమార్..




**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్ జనగామను ప్రత్యేక డివిజన్‌గా ఏర్పాటు చేయాలని,ఇందులో ఇతర డివిజన్‌లకు చెందిన ఓట్లను, ప్రాంతాలను కలుపకుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 1998లో రామగుండం నోటిఫైడ్ ఏరియా నుంచి మున్సిపల్‌గా మార్చిన తర్వాత జనగామ ను మొదటిసారి మున్సిపల్ ఎన్నికల సమయంలో 8వ వార్డుగా మార్చి అందులో బాపూజీనగర్ ను కలిపారని ఆయన అన్నారు,రెండోసారి ఎన్నికల సమయంలో 10వ డివిజన్‌గా మార్చి గంగానగర్‌ను కలిపారని,మూడోసారి జరిగిన ఎన్నికల సమయంలో 9వ డివిజన్‌గా మార్చి గంగానగర్, జి.ఎం.కాలనీలను కొంతభాగం కలిపారని ఆయన అన్నారు.దీని వల్ల గ్రామ ప్రజలు అనుకున్నంత అభివృద్ధి జరుగలేదని అనుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికీ ప్రజలు గ్రామ అభివృద్ధి సరిగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు.ప్రస్తుతం ప్రభుత్వం, ఎన్నికల సంఘం రామగుండం నగర పాలక సంస్థలో డివిజన్‌ల సంఖ్య 50 నుంచి 60కి పెంచే అవకాశం ఉన్నందున జనగామను ప్రత్యేక డివిజన్‌గా మార్చి అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.